క్లుప్తంగా

నిత్యాన్నదాన సంస్థకు విరాళం

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన సంస్థకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ రమణయ్య కుమారుడు శ్రావణ్‌కుమార్ దంపతులు రూ.50వేల విరాళంగా అందజేశారు. ఈ మేరకు మంగళవారం దాత నగదులను ఈఓ రామానుజన్ ఇచ్చారు. అర్చకులు శ్రావణ్‌కుమార్ దంపతులను సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



క్యాంటిన్‌లో తనిఖీ చేస్తున్న ఖాజా హుస్సేన్

డోన్ టౌన్ : ఏమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఏ వస్తువైనా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని డోన్ తూనికలు కొలతల శాఖ అధికారి ఇన్‌స్పెక్టర్ ఖాజాహుస్సేన్ హెచ్చరించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ఉన్న ప్లాట్ ఫాంపై విక్రయించే క్యాంటిన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. కూల్ డ్రింక్‌ను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించి క్యాంటిన్ సీజ్ చేయడంతోపాటు రూ.5వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ హనుమాన్ సింగ్, సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో డీఈఓ విచారణ

బనగానపల్లె : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 8న హెచ్ఎం జానకి తీరును తప్పుపడుతూ విద్యార్థులు చేసిన నిరసనపై డీఈఓ సుధాకర్‌రెడ్డి మంగళవారం విచారణ చేశారు. నిరసనకు కారణాలను ఆయన విద్యార్థులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రాత పూర్వకంగా వివరణ తీసుకున్నారు. ఒక తరగతికి చెందిన విద్యార్థులే నిరసనలో పాల్గొన్నరని, ఓ ఉపాధ్యాయుడు ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తునామని డీఈఓ తెలిపారు. పాఠశాలలో నిరసనలు ధర్నాలు చేయడం మంచి పద్ధతికాదన్నారు. సంఘనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు డీఈఓ పేర్కొన్నారు.

రజకుల అభ్యున్నతికి కృషి

కోవెలకుంట్ల: జిల్లాలో రజకుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రజక సంఘ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా సంజామల మండలం ముదిగేడుకు చెందిన బాలుడు, కోవెలకుంట్ల మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన లింగమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాముడు, గురుమూర్తి, చిన్నరాముడు, మధు, చిన్నపుల్లయ్య పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి వృద్ధుడు

డోన్ టౌన్ : పట్టణంలో యాచక వృత్తి చేసుకుంటూ జీవిస్తున్న వృద్ధుడు మహబూబ్ బాషాను స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అనంతపురం సమీపంలోని బెరాక అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. డోన్ పట్టణంలో యాచకుడిగా జీవనం సాగిస్తున్న అనంతపురం జిల్లా ఉరవకొండ గ్రామానికి చెందిన మహబూబ్ బాషా ఇటీవల అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. స్పందించిన స్ఫూర్తి సభ్యులు మహబూబ్ బాషాను చేరదీసి సపరి చర్యలు చేసి బెరాక ఆశ్రమంలో చేర్పించారు. కార్యక్రమంలో సభ్యులు మధు, చంద్ర, ఓబులాపురం కృష్ణారెడ్డి, అనంతపురం సాయి ట్రస్ట్ విజయసాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్ల తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బనగానపల్లె డిపో ఆర్టీసీ బస్సు తాడిపత్రికి వెళ్తున్న క్రమంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రయాణికుల కోసం నిలిపాడు. అదే సమయంలో ఇటిక్యాలకు చెందిన మోహన్‌రెడ్డి బైక్‌పై కొలిమిగుండ్ల నుంచి స్వగ్రామానికి వెళ్తూ బస్సు వెనుక భాగంలో ఢీకొట్టాడు. ఈప్రమాదంలో అతనికి కాలు విరిగింది. ఎస్ఐ రమేష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించి క్షతగాత్రుడిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డిగ్రీకళాశాలలో అకడమిక్ ఆడిట్

కోవెలకుంట్ల: స్థానిక వాసవీ బొమ్మిదాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. అకడమిట్ ఆడిటర్ రాజేంద్ర కళాశాలలోని పలు విభాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలకు అన్ని వసతులు సమకూర్చిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, న్యాక్ సమన్వయకర్త భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్ల పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సురేష్ నాయుడు, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఇమాంఖాసిం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, లతో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల్లో ప్రజలతోపాటు మహిళలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి హారతులిస్తూ స్వాగతించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతోపాటు సమస్యలను ఎమ్మెల్యే కాటసాని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల కంటే ముందు నిర్వహించిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. పేదల సమస్యలు తెలుసుకుని ప్రజల వద్దకే పాలన సాగిస్తున్న జగనన్నను మరోమారు సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలకు జగనన్న అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. ఆసుపత్రులను అభివృద్ధి చేశారని, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చి రోగుల ఇళ్ల వద్దనే వైద్య సేవలు అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశారని, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా వసుతులు కల్పించారని, అమ్మఒడి, విద్య,వసతి దీవెన పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని చెప్పారు. అదేవిధంగా రైతులకు అన్నివిధాలుగా చేయూతనిస్తున్నారని, విత్తు నుంచి దిగుబడల విక్రయాల వరకు ప్రభుత్వం అండగా నిలిచిందని వివరించారు. టీడీపీ అధికారంలో ఉండగా ప్రజలకు ఉపయోగ పడే పని, ఏ ఒక్కటి చేయకపోగా నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మేం కూడా సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటే మేరుగ్గా అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం అప్పులు పాలైందంటూ గగ్గొలు పెడుతూనే మళ్లీ మేం కూడ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చేప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఏపీఓ రామకృష్ణ, విద్యుత్ ఏఈ గర్జప్ప, ఆర్ఐ రాఘవేంద్ర ప్రసాద్, ఏఓ సుబ్బారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జమీలా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఎం శివరామిరెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్ అహమ్మద్, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మరాజు, సుబ్బారావు, పెద్ద మద్దిలేటి, పెద్దరాజు, బాలస్వామి, పక్కీర్‌సాహెబ్, శూలం వెంకటేశ్వర్లు, పాణ్యం నబిసా, నబి రసూల్, చిన్నరాజు, సిద్దయ్య, మధుబాబు, రవిప్రకాష్, ఈశ్వర్, శ్రీరామ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గిద్దలూరులో 'వై ఏపీ నీడ్ జగన్'

సంజామల: మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండం పిలునిచ్చారు.

భార్య, భర్తలపై కేసు నమోదు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు గ్రామంలో మంగళవారం భార్య, భర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కల్పన తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణమ్మ, ఇంటిపక్కనే ఉన్న సత్యం, లక్ష్మిదేవి ఇంటి గోడ విషయంలో ఘర్షణ పడ్డారు. ఇరువురు నారాయణమ్మను బెదిరించడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సీహెచ్‌సీ పరిశీలన

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి సీహెచ్‌సీని ఫైర్ ఎస్ఐ నరసింహులు మంగళవారం పరిశీలించారు. వైద్యురాలు సాగరికతో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన చర్చించారు.

అయ్యప్పస్వాముల భిక్ష శిబిరం ప్రారంభం


స్వాములకు భిక్ష వడ్డిస్తున్న గురుస్వామి కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి

బనగానపల్లె రూరల్ : స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మాలధారణ దీక్ష స్వీకరించిన స్వాములకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన భిక్ష శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, గురుస్వామి కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి కాటసాని ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతియేటా ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు కమిటీ సభ్యులు, దాతల సహకారంతో అన్నదానం భిక్ష ఏర్పాటు అభినందనీయమన్నారు.

గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

బేతంచెర్ల: గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని సమరసత సేవా ఫౌండేషన్ నంద్యాల డివిజన్ కన్వీనర్ నాగ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని అధికారి మధు శేఖర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రంథాలయాల యొక్క అవశ్యకత, దేశ నాయకుల సేవలను ఆయన గుర్తు చేశారు.

డోన్ టౌన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు గంధ్రలయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డోన్ గ్రంథాలయ అధికారిణి రాధాబాయ్, హెచ్ఎం తొగట సురేష్‌బాబు గ్రంథాయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

కొలిమిగుండ్ల: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం లైబ్రేరియన్ మనోహర్ వారోత్సవాలు ప్రారంభించారు. బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని దేశ మొదటి ప్రధాన మంత్రి నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. ఈనెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి


సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చైర్మన్ రాజేష్

డోన్: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. 27వ వార్డులో రూ.45లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ కల్వర్టు పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి బుగ్గన చొరవతో ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం ద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, కౌన్సిలర్ వెంకట్రాముడు, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, నాయకులు ఎద్దుపెంట వెంకటేష్, మల్లికార్జున, మాబు, గోవిందరాజులు పాల్గొన్నారు.

చాచా నెహ్రూ ఆశయాల సాధనకు కృషి


ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

కోవెలకుంట్ల: దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెహ్రూ 134వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మద్దిలేటిస్వామి, పరంధామ నిలయంలో రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశుడు, మల్లికార్జున, శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, సుగుణ, జహీరాబీ, సురేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట రమేష్, సుదీర్, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

కొలిమిగుండ్ల: బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని ఆకాంక్ష పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈఓలు రాజయ్య, అబ్దుల్ కలాం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలసుబ్బారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డోన్ టౌన్ : దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురష్కరించుకోని బాలల దినోత్సవాన్ని మంగళవారం పాతపేట, నెహ్రూనగర్, వెంకటాపురం ఎలిమెంటరీ స్కూల్‌తో పాటు పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ సేవలను హెచ్ఎంలు వెంకట సుబ్బారెడ్డి, సురేష్, మునీంద్ర వివరించారు.

ప్యాపిలి: మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీఆర్ పల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన క్రీడాకారులకు 2015–16 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు క్రీడాదుస్తులు అందజేశారు. విద్యార్థులకు జలదుర్గం ఎస్ఐ విజయ్‌కుమార్ చేతుల మీదుగా క్రీడాదుస్తులు పంపిణీ చేశారు.

సంజామల: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా గిద్దలూరు పుస్తక సంక్షిప్త కేంద్రం నిర్వహకుడు మద్దిలేటి ఆధ్వర్యంలో చాచా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ తెలుగు పండిత్ చెన్న కేశవ శాస్త్రి, సంజామల గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం శివన్న తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : దేశ సేవ చేసిన మహానాయకులను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్మరించుకోవాలని బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామలక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ పోటీలు ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పోటీల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపాల్ అందజేశారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా బాలాలదినోత్సవం గ్రంథాలయ అధికారి బషీర్‌అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ బాలాల దినోత్సవం కార్యక్రమాన్ని ఏపీ లైబ్రరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఫతేనగర్ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో సీఆర్ఎంటీ సుధాకర్‌రావు తన సొంత నిధులతో 10 మంది విద్యార్థులకు పలక, నోటుపుస్తకాలు,పెన్నులను పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కోవెలకుంట్ల: పట్టణ శివారులోని స్కంధ కాలనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. మంగళవారం ఎస్ఐ వెంకటరెడ్డి సమాచారం మేరకు.. స్థానిక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న రాంభూపాల్‌రెడ్డి ఫెర్టిలైజర్ షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీ రాత్రి స్కూటీపై బిజనవేములకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన రాంభూపాల్ రెడ్డిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి బావమరిది వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న హనుమంతురెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి

బేతంచెర్ల: ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సచివాలయ పంచాయతీ కార్యదర్శి రవి తేజ, డిజిటల్ అసిస్టెంట్ మధుసూధన్ రెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఖాజా హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో 38 సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.35 కోట్లతో జరిగిన అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం కోటపేట కాలనీల్లో వైఎస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

సిమెంట్ నగర్ గ్రామంలో

మండలపరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో2వ సచివాలయం పరిధిలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దస్తగిరి బాబు, సర్పంచ్ ఏస్తేరమ్మ, ఉప సర్పంచ్ మమత, ఎంపీటీసీలు శాంతి, ఇందిర ఆధ్వర్యంలో జరిగిన పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కవాలంటే కార్యక్రమంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, యాకోబ్, శంకరయ్య, యోబ్, గిడ్డయ్య, జేమ్స్, సత్యం, బండి కుమార్, బాబా, భాస్కర్ రెడ్డి, ఖాజా, సలీమ్, డక్కి శేఖర్, జశ్వంత్ రెడ్డి, హెన్రీబాబు, ముస్తఫా,ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్న మరోమారు సీఎం చేద్దాం

డోన్ రూరల్ : ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేద్దామని మద్దిలేటి స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ హనుమంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వలసల గ్రామంలో మంగళవారం హనుమంతురెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజకలు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీలర్ అసోషియేషన్ మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ మురళి, వాలంటరీలు, గృహసారథులు పాల్గొన్నారు.

పల్లెల రూపురేఖలు మార్చిన జగనన్న

ప్యాపిలి: గ్రామాల రూపురేఖలను సమూలంగా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామంలో సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్ల పాలనలో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా చంద్రపల్లి గ్రామానికి సంబంధించి రూ.9, 93, 85,100 ప్రజల ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. అదేవిధంగా రూ. 3,78,55,267 పరోక్ష ప్రయోజనాల ద్వారా గ్రామానికి లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సాయికృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి



సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని వివరిస్తున్న నాయకులు, సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న దృశ్యం


ఆల్వకొండ సచివాలయంలో సంక్షేమ బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

కోవెలకుంట్ల: ప్రభుత్వ సంక్షేమపథకాలను అందుకుని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జెడ్పీటీసీ వెంకటలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. కోవెలకుంట్ల మండలం చిన్నకొప్పెర్ల గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్(ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను వర్తింప చేశారన్నారు. చిన్నకొప్పెర్ల గ్రామ సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు సంక్షేమపథకాల ద్వారా రూ. 19.68 కోట్ల మేర లబ్ధి, రూ. 4.39 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఈఓఆర్డీ రాధిక తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతమ్మ, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, రఘునాథ రెడ్డి, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, ఏఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

బనగానపల్లె : సీఎం జగన్ పాలనలో పార్టీలు, కులాలు మతాలకు అతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెరువుపల్లె గ్రామంలో సర్పంచ్ హుస్సేన్‌బీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏపీకి సీఎంగా జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశారన్నారు. సర్పంచ్ హుస్సేన్‌బీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ గురుప్రసాద్, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు పుల్లయ్యశెట్టి, రామసుబ్బయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేసిన అభివృద్ధిని వివరించండి

సంజామల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు పోచా వెంకట రామిరెడ్డి సూచించారు. మంగళవారం సంజామల మండలం ఆల్వకొండ సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి డిస్‌ప్లే బోర్డ్‌ను మండల పరిపాలన అధికారి విజయ కుమార్ రెడ్డి, సర్పంచ్ అందనం కుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌సి బాబు, రెడ్డిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి,ఆల్వకొండ ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో ముద్దాయికి రిమాండ్

డోన్ రూరల్ : అక్రమంగా మద్యం కేసులో డోన్ పట్టణంలోని పాతపేటకు చెందిన ముద్దాయి సింగం నరేష్‌ను మంగళవారం రిమాండ్‌కు పంపినట్లు సెబ్ సీఐ భీమలింగడు తెలిపారు. సింగం నరేష్ కర్ణాటక నుండి మద్యం అక్రమంగా సరఫరా చేస్తున్నారని సీఐ తెలిపారు. గతంలోనూ అరెస్టు చేశామన్నారు. ఉడుములపాడు గ్రామానికి చెందిన ఈడిగ మహేష్, డోన్ పట్టణంలోని పాతపేటకు చెందిన విద్యాసాగర్, కొండపేటకు చెందిన ఇండ్ల కన్నకు ఇతనే మద్యం సరఫరా చేశావాడన్నారు. ఇతని కోసం కలిసి గాలింపు చర్యలు చేపట్టామని, అయితే ముద్దాయే మంగళవారం డోన్ కోర్టులో మేజిస్టేట్ ఎదుట లొంగిపోయాడన్నారు. 15 రోజుల పాటు జడ్జి రిమాండ్ విధించారన్నారు.

ఆర్టీసీ అద్దె షాపులకు టెండర్లు

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని ఖాళీస్థలాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లను అద్దెకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన షాపులు, ఖాళీ స్థలాల్లో వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేందుకు అద్దెకు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వ్యాపారులు ఈ నెల 23వ తేదీలోపు ఆర్టీసీ కార్యాలయంలో టెండర్ ఫారం తీసుకుని వివరాలతో నింపి 24వ తేదీ నంద్యాల జిల్లా ప్రజారవాణా కార్యాలంలో అందజేయాలని సూచించారు.

అయ్యప్ప స్వాములకు రేకుల షెడ్డు ఏర్పాటు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి రేకుల షెడ్డు ఏర్పాటు చేయించారు. రూ.6లక్షలతో అయ్యప్ప స్వాములకు ఉపయోగపడేలా విశాలమైన రేకుల షెడ్డు నిర్మించారు. ఈఏడాది కొలిమిగుండ్ల గ్రామం నుంచి వంద మంది వరకు అయ్యప్ప స్వామి మాల స్వీకరించారు. స్వాములంతా అక్కడే స్నానాలు ఆచరించి, భిక్ష ఏర్పాటు చేసుకున్నారు. గతంలో ఉన్న ఆలయం చిన్నగా ఉండటంతో స్వాములు ఇబ్బందులు పడుతుండేవారు. ప్రస్తుతం రేకుల షెడ్డు నిర్మించడంతో సౌకర్యంగా మారింది. ఉదయ్‌భాస్కర్‌రెడ్డికి అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.

వేధింపులు కేసు నమోదు

బేతంచెర్ల: తనను అదనపు కట్నం కోసం భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని పట్టణంలోని బైటిపేట కాలనీకి చెందిన సయ్యద్ రేష్మా పోలీస్ స్టేషన్ ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్తపై ఇద్రూస్ బాషాపై వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగమయ్య మంగళవారం తెలిపారు.

సీనియర్ మెకానిక్ మృతి

డోన్ : పట్టణంలోని పాతపేటకు చెందిన లారీ సీనియర్ మెకానిక్ నబీసా(60) మృతి చెందాడు. డోన్ మెకానికల్ ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నబీసా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమ సంస్కారాలకు రూ.5వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

మాలధారణ భక్తులకు అన్నదానం

కోవెలకుంట్ల: స్థానిక హరిహర అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురష్కరించుకుని మంగళవారం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి, ఆలయ ధర్మకర్త విశ్వనాథం తెలిపారు. దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప, శివ, వెంకటేశ్వర, నరసింహ, ఆంజనేయస్వామి మాలాధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కార్తీకమాసం మొదటి రోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, కానాల రవీంద్రనాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, కొండలరావు, శివారెడ్డి, శివ మనోహర్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

బనగానపల్లె : బనగానపల్లె ఆర్టీసీ డిపోలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రవికిశోర్ మంగళవారం తెలిపారు. కార్యక్రమం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఉంటుందని, ప్రయాణికులు, ప్రజలు సమస్యలతోపాటు సూచనలు, సలహాలను 99592 25802 సెల్ నంబరుకు తెలియజేయాలని సూచించారు.